జోరందుకున్న జొన్న కోతలు

- ఆర్మూర్ డివిజన్‌లో 50 వేల ఎకరాల్లో సాగు
- ధరను తగ్గించే ప్రయత్నం చేస్తున్న వ్యాపారులు
- సిండికేట్‌గా మారిన పరిస్థితి


ముప్కాల్‌లో హార్వేస్టర్‌తో జొన్న నూర్పిడి

బాల్కొండ: ఎర్ర, తెల్ల జొన్న పంటల కోతలు జోరందుకున్నాయి. ఆర్మూర్ డివిజన్‌లో వీటిని అధికంగా సాగు చేస్తారు. జొన్న పంటను హార్వేస్టర్‌తో నూర్పిడి చేయడంతో పాటు, తెల్లజొన్నను కూలీల చేత కోయిస్తున్నారు. అలా కోసిన తెల్లజొన్నను మళ్లీ హార్వేస్టర్‌తో నూర్పిడి చేస్తారు. డివిజన్‌లోనే 50 వేల ఎకరాల్లో జొన్న పంటను సాగు చేశారు. స్వల్పకాలిక పంట, తక్కువ పెట్టుబడితో సాగు చేస్తున్న పంట కావడంతో రైతులు జొన్న వైపు మొగ్గు చూపారు. ఎకరానికి 18 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందంటున్నారు. ప్రస్తుతం ఎర్ర జొన్న పంట క్వింటాల్‌కు రూ.3800, తెల్ల జొన్న పంట క్వింటాల్‌కు రూ. 3600 పలుకుతుంది. కోతలు జోరందుకోవడంతో దళారులు రంగప్రవేశం చేసి ధర తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. వ్యాపారుల సిండికేట్ భారీ నుంచి కాపాడలని రైతులు కోరుతున్నారు.

క్లుప్తంగా

యూజీసీ ముసాయిదాను వెనక్కి తీసుకోవాలి



వేల్పూర్: విశ్వవిద్యాలయ కార్యకలాపాల్లో గవర్నర్లకు ప్రవేశం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యూజీసీ ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని వేల్పూర్ మండల అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సోమ వారం వేల్పూర్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద యూజీసీ ముసాయిదాపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రభాకర్, ఉపాధ్యక్షుడు శివకృష్ణ, చమార్ పాల్గొన్నారు.

వంద శాతం పన్ను వసూలే లక్ష్యం



ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలో వంద శాతం ఇంటి పన్నుల వసూలే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సోమవారం పేర్కొన్నారు. అందులో భాగంగా వార్డు అధికారుల ఆధ్వర్యంలో మున్సిపల్ బిల్ కలెక్టర్లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి పన్నులు వసూలు చేస్తున్నారు. కార్యక్రమంలో వార్డు అధికారులు అగ్గు నర్సయ్య, హేమంత్‌రెడ్డి, విజయ్, సాయిచరణ్, బిల్ కలెక్టర్లు చెన్న గంగామోహన్, రాజశేఖర్, సువర్ణ తదితరులున్నారు.

ఎస్సెస్సీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల వితరణ




వేల్పూర్ : మండలంలోని పడగల్ ఉన్నత పాఠశాలలో 36 మంది ఎస్సెస్సీ విద్యార్థులకు 2017–18 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం పరీక్ష ప్యాడ్‌లు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెలలో జరుగబోయే ఎస్సెస్సీ పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 5 వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాంచందర్ , ఉపాధ్యాయులు, జలంధర్, నారాయణ, శంకర్, దాస్,రాంచందర్, సుమలత, గోదావరి, పీఈటీ రాజేశ్వర్, పూర్వవిద్యార్థులు ఆనంద్,అజయ్,అతిక్, శ్రీకాంత్,లక్ష్మీపతి, పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



బోధన్‌టౌన్(బోధన్): పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేసి హోమం చేశారు. నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ కత్రోజు నాగేంద్రచారీ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌చారీ, సంఘం వ్యవస్థాపకులు రాందాస్ చారీ, శివాలయం చైర్మన్ హరికాంత్ చారీ, సర్వకార సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ చారీ, స్వర్ణ కార సంఘం జిల్లా అధ్యక్షులు తంగళ్లపల్లి శ్రీనివాస్‌చారీ, కోశాధికారి అశోక్‌చారీ, మనుమయ సంఘం పట్టణ అధ్యక్షులు లక్ష్మణ చారీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్రేశ్వర శివాలయం ఈవోగా రాములు



బోధన్‌రూరల్ : బోధన్ శ్రీ చక్రేశ్వర శివాలయం, మారుతి మందిరం ఈవోగా ఎస్.రాములు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం శ్రీ చక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు, భక్తుల సహకారంతో శ్రీ చక్రేశ్వర శివాలయం, మారుతి మందిర్ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్
- వర్ని ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ


ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

వర్ని: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా చూడాలన్నారు.ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందులు, వైద్యులతో పాటు సిబ్బంది హాజరు రిజిస్టరు, ఇన్, అవుట్ పేషంట్ల రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్యం విధానాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో సిబ్బంది అనుమతులు లేకుండా ఇతర ఆస్పత్రులలో పనిచేయడం, డిప్యుటేషన్‌లకు వెళ్లడంపై అసహనం వ్యక్తం చేశారు. కేటాయించిన ప్రాంతాల్లో మాత్రమే పనిచేయాలని అనుమతి లేకుండా డిప్యుటేషన్లపై, తాత్కాలిక సర్దుబాట్లు చేసుకోరాదని హెచ్చరించారు. కుక్క, కోతి, పాము కాటుకు సంబంధించిన మందుల వివరాలను ఆస్పత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన మందులను ఇండెంట్ పెట్టి తెప్పించుకోవాలని ప్రైవేటు మెడికల్‌లకు పంపరాదని సూచించారు. రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. అన్ని చికిత్సలకు వైద్యం చేయాలని, అత్యవసర సేవలకు మాత్రమే జిల్లా ఆస్పత్రికి తరలించాలని సూచించారు.

ఘనంగా ఎమ్మెల్యే పోచారం జన్మదిన వేడుక


వర్నిలో కేక్ కట్ చేస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి

రుద్రూర్/వర్ని/కోటగిరి/పోతంగల్ : వర్ని మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ శాసన సభ్యుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను సోమవారం రుద్రూర్, కోటగిరి, పోతంగల్, చందూర్, మోస్రా, వర్ని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోచారం అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆర్మూర్: చిన్నతనం నుంచే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండి పాటించాలని ఆర్మూర్ మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో మున్సిపల్ పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మి నర్సయ్య, వార్డ్ ఆఫీసర్ అవినాష్, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల


ఫలితాలను విడుదల చేస్తున్న ప్రిన్సిపల్

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కళాశాలలో ప్రిన్సిపల్ సురేష్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. బోధన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ గుర్తింపు పొందిన మొట్టమొదటి సారి తెలంగాణ యూనివర్సిటీ సీవోఈలు డాక్టర్ అరుణ, డీ.కె. రాజు, ఏసీవోఈ శాంతాబాయి, బాబురావ్, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో పరీక్ష ఫలితాలను విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ పరీక్ష ఫలితాలను https://gdctg.cgg.gov.in/bodhan.edu వెబ్ సైట్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులు ఫలితాలను తెలుసుకోవచ్చని ప్రిన్సిపల్ వెల్లడించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వరప్రసాద్ ఉన్నారు.

పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు

వేల్పూర్ : మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం పడగల్ గ్రామంలోని జీసస్ క్రైస్ట్ ప్రేయర్ ఏ.జి చర్చ్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాస్టర్ నోవా(జాన్కంపేట్), ఉపాధ్యక్షుడిగా పాస్టర్ రవిపాల్(వేల్పూర్), కార్యదర్శిగా పాస్టర్ ఐనక్(అంక్సాపూర్), సహాయ కార్యదర్శిగా పాస్టర్ లాజరస్(కొత్తపల్లి ఎన్), కోశాధికారిగా పాస్టర్ చిట్టిబాబు(అంక్సాపూర్), సలహాదారులుగా పాస్టర్ సీయోనుకుమార్, పాస్టర్ ప్రేమ్ కుమార్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నోవా మాట్లాడుతూ పాస్టర్లకు, క్రైస్తవులకు అందుబాటులో ఉండి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



కళకళలాడుతున్న కరివేపాకు తోట

మాక్లూర్ మండలం కృష్ణనగర్ గ్రామంలో రోడ్డు పక్కనే వేసిన కరివేపాకు తోట పచ్చదనంతో చూపరులను ఆకర్షిస్తోంది. రైతు వెంకటరావు ఏడు ఎకరాల విస్తీర్ణంలో కరివేపాకు పంటను పండిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా కరివేపాకును పండిస్తున్నట్లు తెలిపారు.
– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

అధ్యాత్మికం

■ నవనాథ సిద్ధుల గుట్టపై నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన



ఆర్మూర్ : పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వేద మంత్రాల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. మోర్తాడ్‌కు చెందిన గడ్డం జయచందర్‌రెడ్డి పద్మజ దంపతులు నవగ్రహ గుడి నిర్మాణానికి సహకరించారు. గుట్టపై నిర్మిస్తున్న కాటేజీలకు కీ.శే. రాజుల దేవి అనూష జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు రాజులదేవి నర్సయ్య, రాజమణి దంపతులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం శివునికి పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం మీరా హన్మంతు దంపతుల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు భారత్ గ్యాస్ సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, చరణ్‌రెడ్డి, జిమ్మి రవి, సంధ్య, బట్టు శంకర్, ఆనందర్, సిద్ధుల గుట్ట సేవా సమితి, భజన మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

■ బంగారు వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం..



బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామంలోని బంగారు వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. దేవాతాహ్వానం, కలశ స్థాపన, ధ్వజారోహణ, యాగ శాల ప్రవేశం, హోమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ముత్యాల తలంబ్రాల చేత స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించబడుతుందని పండితులు తెలిపారు.

శివ శ్రీనివాసుని వేడుకలు..

ముప్కాల్ మండల కేంద్రంలోని శివ శ్రీనివాసుని ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ప్రారంభించారు. ఆలయంలో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

■ ఘనంగా ఆలయ వార్షికోత్సవం



నవీపేట : మండల కేంద్రంలోని ధర్యాపూర్ కాలనీలో గల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.దేవతామూర్తులకు జలాభిషేకం, పుష్పాభిషేకం వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహణ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

■ బాగేపల్లిలో శ్రీరామాలయ వార్షికోత్సవాలు



రెంజల్(బోధన్): మండలంలోని బాగేపల్లి గ్రామంలో సోమవారం శ్రీరామాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలను వైభవంగా ప్రారంభించారు. అర్చకులు ఆలయ ఆవరణలో రాములోరి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల విరాళాలతో నిర్మించిన ఆలయ వార్షికోత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సాయాగౌడ్, గోపాల్, మాజీ సర్పంచ్ పాముల సాయిలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

■ భగవన్నామస్మరణ చేయాలి



వర్ని: రోజు భగవన్నామ స్మరణ చేస్తూ ఆలయాలను దర్శించుకోవాలని హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి పేర్కొన్నారు. వర్ని మండలం కూనిపూర్ గ్రామంలో నిర్మించిన అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, డీసీసీబీ మాజీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

■ ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. పెద్దపోచమ్మ, చిన్న పోచమ్మ విగ్రహాలతో పాటు నవగ్రహాలను వైభవంగా సోమవారం ప్రతిష్ఠించారు. జంటలచే యజ్ఞం చేయించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా లక్ష్మీనృసింహుడి కల్యాణం


నృసింహుడి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నృసింహుడి కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య వైభవంగా జరిగింది. భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా లక్ష్మి దేవిని, అనంతరం నృసింహుడిని పల్లకీలో ఊరేగించి కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. ఎదుర్కోలు అనంతరం వేద పండితులు స్వామివారి కల్యాణం జరిపించారు. ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి. ఆలయ ఈవో గింజుపల్లి వేణు దంపతులు స్వామివారి కల్యాణ పెద్దలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మిద్దె చిన్నయ్య, రాధాకిషన్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, మంద సంజీవ్ , కేసీలింగన్న, అర్చకులు తదితరులున్నారు.

సరుకుల పంపిణీ

నిజామాబాద్ రూరల్ : మండలంలోని శాస్త్రీనగర్‌లో గల నిర్మల సదన్ వృద్ధాశ్రమంలో కౌండిన్య , గౌడ మహిళ స్వచ్ఛంద సంస్థ సభ్యులు వృద్ధులకు సరుకులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌండిన్య , గౌడ మహిళ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు పడాల మాధవి గౌడ్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అనాథలకు సరుకుల పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని బాల సదన్‌లో దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కౌండిన్య, గౌడ మహిళ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పడాల కవిత, జోగాన పల్లి శారద, తదితరులున్నారు.

సమాచారం

■ 12, 19 తేదీల్లో సదరం క్యాంపులు

డొంకేశ్వర్(ఆర్మూర్): దివ్యాంగుల కోసం ఈ నెల 12, 19వ తేదీల్లో సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సాయాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది వరకే మీసేవ కేంద్రాల్లో సదరం స్లాట్ బుక్ చేసుకుని ఉంటే మొబైల్ నంబరుకు ఎస్ఎంఎస్ వస్తుందని, అందులో సూచించిన తేదీల్లో హాజరు కావాలన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంపులకు స్లాటు రసీదుతో పాటు ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజు ఫోటో, మెడికల్ రిపోర్టులు తీసుకుని రావాలని సూచించారు.

■ రేపు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ఎడపల్లి(బోధన్) : మండలంలో జైతాపూర్ గ్రామంలోని రైతు పాపారావు పంట పొలంలో కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మంగళవారం రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించనున్నారు . రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాపారావు కోరారు.

త్రిపుర గవర్నర్‌కు జ్ఞాపిక అందజేత


జ్ఞాపిక అందజేస్తున్న జీజీ ఫౌండేషన్ ప్రతినిధులు

ఆర్మూర్: ఆర్మూర్ పర్యటనకు వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి పట్టణానికి చెందిన జీజీ ఫౌండేషన్ ప్రతినిధులు సోమవారం జ్ఞాపికను అందజేసి సన్మానించారు. క్షత్రియ (పట్కరి) సంస్కృతికి చెందిన తలకు టోపీ, పట్టు శాలువా, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గుజరాతి నివేదన్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు డీజే దయానంద్, అల్జాపూర్ రాజేశ్వర్, సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు నారాయణ వర్మ, డీజే కాశీనాథ్, డీజే సునీల్, దుర్గా ప్రసాద్, బోచ్కర్ వేణు తదితరులున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	భవాని వార్డ్-1997(తెలుగు)-12.30 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 3.10 9.00 ఒక పథకం ప్రకారం(తెలుగు)-6.10
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	పట్టుదల (తెలుగు) -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-4	తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	తండేల్(తెలుగు)-11.00 1.45 4.40 7.35 10.30
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం - 1.30, 7.30
స్క్రీన్-3	పట్టుదల(తెలుగు)-11.00, 1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	పట్టుదల (తెలుగు) - 10.05 1.15 4.25 7.35 10.45
స్క్రీన్-3	స్కై ఫోర్స్ (హిందీ) - 10.15 డాకు మహారాజు - 1.00, 7.20 దేవా (హిందీ) - 4.05, 10.25
స్క్రీన్ -4	దేవా (హిందీ) - 10.00, 7.10 స్కై ఫోర్స్ (హిందీ) - 1.15, 10.25 మదగజరాజ (తెలుగు) - 4.00

లలితామహల్	తండేల్(తెలుగు)-11.00, 2.00, 6.00, 10.00
దేవి	పట్టుదల (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
నటరాజ్	బాదాస్ రవికుమార్(హిందీ)-11.00, 2.00, 6.00, 10.00
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	87,100	వెండి(కిలో)	99,500
22 క్యారెట్స్	80,382	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800